క్లుప్తంగా

సింగరేణి డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



డైరెక్టర్ గౌతమ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సింగరేణి(కొత్తగూడెం): ఇటీవల సింగరేణి డైరెక్టర్(పా)గా విధుల్లో చేరిన గౌతమ్ పొట్రును వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసునాయక్ సోమవారం కొత్తగూడెంలోని కార్యాలయంలో కలిశారు. డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన సన్మానించి మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు వైరా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సింగరేణి నిధులు కేటాయించాలని కోరారు. కంచర్ల చంద్రశేఖర్‌రావు, వెల్లంకి వెంకటేశ్వర రావు, గుగులోత్ కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ప్రకాష్

పాల్వంచ: మండలంలోని స్థానిక కరకవాగు గ్రామానికి చెందిన భట్టు మంజుల కేన్సర్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ రూ.22 వేల నగదును సోమవారం కుటుంబసభ్యులకు అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చలవాది రాజ్యలక్ష్మి, కొత్తగుండ్ల కుటుంబ రావు, సునీత, కొండ్లె శ్రీనివాస్, మిల్లు రవీందర్, కళాంజలి నాయుడు, పెనుకొండ కార్తీక్, సంపత్, గోవింద్ మణియార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతరను విజయవంతం చేయాలి

పాల్వంచ: ఈనెల 26న లోయర్ ట్యాంక్ బండ్‌లో కనకాల కట్టమైసమ్మ అమ్మవారికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాలను సమర్పించే జాతరను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక బొల్లేరుగూడెంలోని కుమ్మరి సంఘం జిల్లా కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘం ట్రెజరర్ కోరంపల్లి కుమార్, సత్యనారాయణ, సైదులు, హనుమంతరావు, ప్రవీణ్ కుమార్, రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూపర్‌బజార్(కొత్తగూడెం): విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొత్తగూడెం విద్యుత్ ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బార్మాక్యాంప్, బాబుక్యాంప్, బర్లీపీట్, సన్యాసిబస్తీ, మధురబస్తీ, బస్టాండ్ ఏరియా, పోస్టాఫీస్ ఏరియా, రామాటాకీస్ ఏరియాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు.

టేకులపల్లి: మండలంలోని బొమ్మనపల్లి సెక్షన్ కోయగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఉండదని బొమ్మనపల్లి సబ్‌స్టేషన్ ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

గనులు, కార్మికుల పరిరక్షణకు ఉద్యమాలు



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి బొగ్గు గనుల, కార్మికుల పరిరక్షణకు బృహత్తర ఉద్యమాలకు బీఎంఎస్ శ్రీకారం చుట్టబోతుందని అందుకు నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా కావాలని బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని వివేకనందా పాఠశాలలో జరిగిన యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూలై 24 నుండి సెప్టెంబర్ 15 వరకు నాలుగు విడతలుగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్, పులి రాజిరెడ్డి, రమాకాంత్, సత్తెయ్య, సారంగపాణి, శ్రీనివాస్, టీఎస్ పవన్‌కుమార్, రవీందర్, రాంసింగ్, వేణుగోపాల్, హరిన్, జగన్మోహన్‌రావు ఉన్నారు.

పనులు పూర్తి చేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఫహీం దాదా అన్నారు. రామవరంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను సోమవారం సీపీఐ బృందం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. దబ్బేటి గురుమూర్తి, ఖయ్యూం, మర్రి గోపి, వంశీ, దాసు, రణధీర్, గోపి, శ్యాం ఉన్నారు.

అడుగుకో గుంత..

అధ్వానంగా మున్సిపల్ రోడ్లు
- గుంతలమయంగా ప్రభుత్వాస్పత్రి, కేఎస్పీ రోడ్లు
- ప్రజలకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు



అధ్వానంగా ఉన్న ప్రభుత్వాస్పత్రికి వెళ్లే రోడ్డు





గుంతలమయంగా మారిన రోడ్లు..

పాల్వంచ: మున్సిపల్ రోడ్లు అధ్వానంగా మారాయి. పాల్వంచలోనే ప్రధాన రోడ్డు అయిన ప్రభుత్వాస్పత్రికి వెళ్లే రోడ్డులో అడుగుకో గుంత ఏర్పడి స్థానికులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం వందలాది మంది తిరిగే ఈ రోడ్డు మొత్తం దెబ్బతిన్నా గుంతలను పూడ్చడం లేదు. అంతేగాక కొత్త రోడ్డయినా మంజూరు చేయడం లేదు.

ఇబ్బందులు వర్ణనాతీతం..
బస్టాండ్ పక్కన పెట్రోల్ బంక్ నుంచి పోలీస్‌స్టేషన్, ప్రభుత్వాస్పత్రి, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కార్యాలయం, ఎంపీడీఓ, మీసేవ, బ్యాంక్‌లు, ప్రైవేట్ ఆస్పత్రులు, మార్కెట్‌లోని అన్ని రకాల షాపులు ఈ రోడ్డులోనే ఉన్నాయి. ఈ రోడ్డు గుండానే అధికారులు, వివిధ పనుల నిమిత్తం నిత్యం ప్రజలు అటుగా రాకపోకలు సాగిస్తుంటారు. కొంత కాలంగా ఈ రోడ్డు మొత్తం దెబ్బతిని అడుగుకో గుంత చొప్పున ఏర్పడ్డాయి. ఎక్కువ జనసంచారం ఉండే ఈ రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి.

మరమ్మతుల పేరిట ధ్వంసం
అంబేడ్కర్ సెంటర్ నుంచి కేఎస్పీ రోడ్డుకు వెళ్లే రోడ్డు సైతం గుంతలమయంగా, ప్రమాదభరితంగా మారింది. ఇది ఆర్‌అండ్‌బీ రోడ్డు కాగా తాగునీటి పైపులైన్ల లీకేజీలు ఏర్పడటంతో వాటి మరమ్మతుల నిమిత్తం ఈ రోడ్డును పలుమార్లు పగలగొట్టి గుంతలు తీసి మరమ్మతులు చేసి పూడ్చివేసారు. అయితే ఈ రోడ్డులో గుంతలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగలగొట్టిన తారురోడ్డు స్థానంలో మళ్లీ రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్ డీఈ మురళీ, ఏఈ రాములను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

ఆస్పత్రికి వెళ్లే రోడ్డు అధ్వానం



బస్టాండ్ పక్క రోడ్డులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ ఏరియా ఉంది. నిత్యం ఇటుగా ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు అడుగడుగునా గుంతలుపడినా అధికారులు పట్టించుకోవడం లేదు. గుంతల వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

– ఈగ పెద్ది రాజు, స్థానికుడు

ప్రమాదకరంగా కేఎస్పీ రోడ్డు



కేఎస్పీ రోడ్‌లో పైపులైన్ల లీకేజీ మరమ్మతుల కోసం తారు రోడ్లు పగులగొట్టారు. అప్పటి నుండి సబ్‌స్టేషన్ ఏరియా వద్ద, బొల్లేరుగూడెం స్కూల్‌కు వెళ్లే రోడ్డు వద్ద ప్రమాదభరితంగా మారింది. గుంతలను తిరిగి తారు రోడ్డుతో పూడ్చాలి. ఇటీవల వేసి ఈ రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

– విల్సన్, స్థానికుడు

మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు



కొత్తగూడెంఅర్బన్: మొక్క నాటుతున్న పోలీసులు



పాల్వంచరూరల్: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ సతీష్‌కుమార్



టేకులపల్లిలో..

కొత్తగూడెంఅర్బన్: మత్తు పదార్థాల వినియోగంతో ఎన్నో అనర్థాలు కలుగుతాయని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం పాతకొత్తగూడెంలోని తెలంగాణ స్కూల్‌లో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావొద్దు
పాల్వంచరూరల్: విద్యార్థులు చదువులపైన ప్రత్యేక చూపి ఉన్నత స్థానాలు అధిరోహించాలని మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ప్రతిభా జూనియర్ కళాశాలల్లో సోమవారం విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సీఐ సతీష్‌తో కలిసి మొక్కలను నాటారు. రూరల్ ఎస్సై సురేశ్, ప్రిన్సిపాల్ అన్వేష్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టేకులపల్లి: మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ యువతకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర గురుకులం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఎస్సై ఆలకుంట రాజేందర్, కానిస్టేబుల్ నవీన్, ప్రిన్సిపల్ రవీందర్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

పాల్వంచరూరల్: మండలంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం సోమవారం పాండురంగాపురం, తవిశలగూడెం, ఇల్లెందులపాడు పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. వెంకటనారాయణ, రాంబాబు, రమేష్, గోపి, పృథ్వీ ఉన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

కొత్తగూడెంఅర్బన్: అంబేడ్కర్ ఆశయాల్లో రాష్ట్ర మంత్రి వివేక్ కృషి అనిర్వచనీయమని అంబేడ్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. నూతనంగా గడ్డం వివేక్ మంత్రి పదవీ బాధ్యతలు చేట్ చేపట్టిన సందర్భంగా సోమవారం ఆయన్ను హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ కుసుమ భోగరాజ్, చెన్నయ్య, తలమల హసన్, తల్లం శంకర్ ఉన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళి



కొత్తగూడెంఅర్బన్: మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



టేకులపల్లిలో..

కొత్తగూడెంఅర్బన్: భారతసమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన మహానాయకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీతారాంపురంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదానం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, శక్తి కేంద్ర ఇన్‌చార్జి మాలోత్ మహాలక్ష్మి, వినోద్ కుమార్, దినేష్, లక్ష్మణ్ లక్ష్య, హేమీ పాల్గొన్నారు.

చుంచుపల్లి: మండలంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొదట మాజీ మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్, నరసింహారావు, పెరుమాళ్ల కుమారస్వామి, భూపతి రమేష్, శ్రీను, గుడిబల్ల రమేష్, మురళి పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు భూక్యా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు, భూక్యా చరణ్, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: మండలంలోని కొండంగుల బోడులో ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ మండలం కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో హైస్కూల్‌లో మొక్కలు నాటారు. పార్టీ మండల అధ్యక్షుడు తేజావత్ శంభునాయక్, దారావత్ ధ్రావ్ సింగ్, బాలాజీ నాయక్, రాజు, రాందాస్ ఉన్నారు.



జూలూరుపాడు: పడమటనర్సాపురంలో..



చుంచుపల్లిలో..

నేడు ఎమ్మెల్యే పర్యటన

జూలూరుపాడు: మండల కేంద్రంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ... మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పార్టీ స్థానిక కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగే జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరవుతారని, 3 గంటలకు రైతు విజయోత్సవ సంబురాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అప్రకటిత కరెంట్ కోతలు నివారించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని డిమాండ్ చేస్తూ జేబీపీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం డీఈ కార్యాలయం ఎదుట చెవిలో పూలు, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ మాట్లాడుతూ.. పగలు, రాత్రి అని తేడా లేకుండా రోజుకు అనేక సార్లు కోతలు విధిస్తున్నారని, గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు లేవన్నారు. విద్యుత్ కోతలను నివారించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షుడు వీరూనాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, తడికమల్ల దిలీప్, సంజీవ్, అచ్చయ్య, శరత్, ధనుంజయ్ ఉన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ



బీరువా వితరణ చేసిన అసోసియేషన్ సభ్యులు

చుంచుపల్లి: తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ ఆధ్వర్యంలో రామాంజనేయ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం బీరువాను వితరణ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, హెచ్‌ఎం జగ్గీదాస్, సెక్రటరీ సురేష్ కుమార్, సీతారామ శాస్త్రి, అంజనానందం, పాండురంగారావు, కామేశ్వరరావు, మ్మయ్య, సోందుబాబు, రాములు, శివరామకృష్ణ, నాగేశ్వరరావు, గురుమూర్తి, ధర్మారావు ఉన్నారు.

రైతుభరోసా డబ్బులు రైతులకే ఇవ్వాలి
టేకులపల్లి: అసలే వర్షాలు పడక రైతులు దిగాలు పడుతున్నారని ఈ సమయంలో రైతుభరోసా డబ్బులు ఆపడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని, జమయ్యే డబ్బులు వారికి ఇవ్వాలని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. ఈ మేరకు సోమవరం గొల్లపల్లిలోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకుకు వెళ్లి రైతుల తరపున బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడారు. గతంలో తీసుకున్న రుణబకాయిల కారణంగా రైతుల ఖాతాలను హోల్డ్‌లో పెట్టడం సరైంది కాదని రైతులకు డబ్బులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటా..

- ఎమ్మెల్యే కూనంనేని



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచరూరల్: ప్రజలకు సేవలు అందించే నాయకులను, పార్టీలను ప్రజలు ఆదరిస్తారని తాను ప్రజాసేవ కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో అందుబాటులో ఉండి పనిచేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలపరిధిలోని జగన్నాథపురంలో సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో పలువురు సీపీఐ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ సభ్యత్వాలను అందజేశారు. తనను నమ్మి ఓట్లువేసి గెలిపించిన ప్రజలు ఆశించిన అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు.

ఆర్టీసీ సర్వీసు ప్రారంభం..
పల్లెపల్లెకు ఆర్టీసీ బస్సు ప్రయాణ సేవలను విస్తరింపజేస్తామని, మారుమూల గ్రామాలకు రహదారి సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో పాల్వంచ నుంచి ఉల్వనూరు గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే పచ్చజెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత నాయకులతో కలిసి మొదటి టిక్కెట్ కొని బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబిర్‌పాషా, రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వినంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, నిమ్మల రాంబాబు, నాగరాజు, శనిగారపు శ్రీనివాసరావు, వెంకన్న, సుధాకర్, కిషోర్, మహేష్, రాహుల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని సుదిమళ్ల, బొజ్జాయిగూడెం, బాలాజీనగర్, సుభాష్‌నగర్, రాఘబోయినగూడెం పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడతలో మరికొంత మందికి అవకాశం దక్కుతుందన్నారు. ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, ఎంపీడీఓ ధన్‌సింగ్, ఎంపీఓ చిరంజీవి, హౌసింగ్ ఏఈ స్వాతి, చీమల నాగరత్నమ్మ, మోకాళ్ల వెంకటమ్మ, పులి సైదులు, మండల రాము, సురేందర్, స్వాతి, పద్మ, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శివ, కిరణ్, భిక్షం, ప్రసన్న, ధనుంజయ్, కృష్ణ ఉన్నారు.

హెచ్‌టీ లైన్ తొలగించాలని వినతి..
ప్రమాదకరంగా ఇళ్ల మీదుగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని సుభాష్‌నగర్ వాసులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ తీగల కారణంగా గతంలో ఇరువురు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారని, పలువురు గాయపడ్డారని వివరించారు. అనేకసార్లు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినా పట్టించుకోట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింహారావు, వెంకటాచారి, రాజు, రవి, సుధాకర్, శ్రీలక్ష్మి, జానకి తదితరులు పాల్గొన్నారు.

‘పాలన గాలికి వదిలేశారు..’



కొత్తగూడెంఅర్బన్: ధర్నా చేస్తున్న నాయకులు



ఇల్లెందులో..

ఇల్లెందు/ ఇల్లెందు రూరల్: గడిచిన 18 నెలల కాంగ్రెస్ కాలంలో పాలన గాలికి వదిలేశారని, ఆరుగ్యారంటీలు అమలు అధ్వానంగా ఉందని, కేవలం ఎన్నికల ముందు రైతుభరోసా నిధులు జమా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, దిండిగాల రాజేందర్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అంకుషావలీకి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. సిలివేరు సత్యనారాయణ, ఎస్ రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అబ్దుల్ నబీ, జబ్బార్, గిన్నారపు రాజేష్, కటకం పద్మావతి, తోట లలిత శారద, సామల మాధవి, సంద బింధు, చీమల సుజాత, వాంకుడోతు తార, నెమల ధనమ్మ, సన రాజేష్, చాంద్‌పాషా, హరిప్రసాద్ యాదవ్, రేణుక, శీలం రమేష్, శివ, ఉపేందర్, బీఎస్‌ఆర్‌గౌడ్, వీరస్వామి, సురేష్ పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి
కొత్తగూడెంఅర్బన్: అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతాలక్ష్మీ మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి సమస్యలు పరిష్కరించాలన్నారు. మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, నాయకులు ఖాజా, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్లమధు, పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగరాజు, మజీద్, అన్వర్ ఖాజా, కనకయ్య, శ్రీనివాస్, వెంకట రమణ, రమేష్ శ్రీదేవి, శైలజ, కోమల తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి: బీఆర్ఎస్ పిలుపులో భాగంగా బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రయ్య ఆధ్వర్యంలో పలు సమస్యలపై బాబుక్యాంప్ పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు ఎలదండి సదా మోహన్, పెయింటర్ రవి, దీపక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: మండలంలోని పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గ్రామా పంచాయతీల వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మెర వరప్రసాద్ గౌడ్, బాలు, రేణుక, లాలు, నాగభూషణం, నరేందర్, బుర్రి వెంకటేశ్, బండి రాంబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కార్యాలయంలో కమిషనర్ కె.సుజాతకు వినతిపత్రం అందించారు. పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సింధు తపస్వీ, రంజిత్, హర్షవర్ధన్, వైఆర్ నాయుడు, సురేష్, మంజుల, రమణ, వీరభద్రం, రేగడి మధు, సరళ, ఉమా, స్వరూప ఉన్నారు.

సంక్షిప్తంగా..

దేశ భవితకు కమ్యూనిజమే మార్గం
పాల్వంచరూరల్: దేశ భవితకు కమ్యూనిజమే మార్గమని సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.షాబిర్ పాషా అన్నారు. మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్మారక స్థూపాన్ని సోమవారం వారు ఆవిష్కరించారు. వినంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, రాహుల్, సుధాకర్, అప్పారావు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల మంజూరుచేయాలి
జూలూరుపాడు: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు పెరుమాళ్ల పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఎం మండల కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాటాడారు. నాయకులు పృథ్వీ, ప్రసాద్, చరణ్, ప్రదీప్, ఆకాష్ ఉన్నారు.

గృహోపకరణాలు దగ్ధం
పాల్వంచ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన పట్టణంలోని అట్టూరి సెంటర్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సెంటర్‌లోని బాదావత్ బుజ్జికి చెందిన ఇంట్లో ఏసీ షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుని అగ్నిప్రమాదం సంభవించింది. ఫైరింజన్లు అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష విలువైన గృహోపకరణాలు దగ్ధమైనట్టు బాధితులు తెలిపారు.

టీయూసీఐ కార్యదర్శిగా యాకుబ్‌షావలీ



ఇల్లెందు: టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఇల్లెందుకు చెందిన యాకుబ్‌షావలీ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఇల్లెందులో యాకుబ్‌షావలీ మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జరుగగా ఈ మహాసభల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఆర్. మధుసూదన్ రెడ్డిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.

సీనియర్ సెక్యూరిటీ గార్డ్ మృతి
సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం సింగరేణి ఏరియా సీనియర్ సెక్యూరిటీ గార్డు వంగ శ్రీనివాసరావు(56) సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు హైదరాబాద్‌లో చికిత్స చేయిస్తుండగా మృతి చెందాడని కుటుంబీకులు వెల్లడించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా, కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ విభాగం ఉద్యోగులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి
ఇల్లెందురూరల్: కేంద్ర ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవో చిరంజీవి సూచించారు. మండలంలోని కొమరారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సోమవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్, సెర్ప్ సీసీ కొమ్మాలు పాల్గొన్నారు.